ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 12.07.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మయన్మార్ సైబర్ స్కామ్ ముఠాలు అక్రమంగా నిర్బంధించిన భారతీయులను వెంటనే విడుదల చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జై శంకర్ మయన్మార్ విదేశాంగ మంత్రి యు థాన్ స్వే ని కోరారు.
2. కేంద్ర భద్రతా దళాల నియామకాలలో మాజీ అగ్నివీరులకు పది శాతం రిజర్వేషన్లు అమలవుతుందని కేంద్ర భద్రతా దళాలు స్పష్టం చేశాయి.
3. నీట్ పేపర్ లీకేజి కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాకేశ్ రంజన్ అలియాస్ రాఖీని కేంద్ర దర్యాప్తు సంస్థ - సిబిఐ అరెస్ట్ చేసి పది రోజుల రిమాండ్ కు పంపింది.
4. చార్ ధామ్ యాత్రికులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ , ABHAను eSwasthya Dham పోర్టల్‌లో పొందవచ్చని , దీనివల్ల యాత్రికుల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించడం సాధ్యమవుతుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

**JAISHANKAR-U THAN SWE MEETING**

మయన్మార్‌లో సైబర్ స్కామ్ ముఠాలు అక్రమంగా నిర్బంధించిన భారతీయులను త్వరగా విడుదల చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మయన్మార్ ఉప ప్రధానమంత్రి , విదేశాంగ మంత్రి యు థాన్ స్వేని కోరారు. బిమ్స్ టెక్ విదేశాంగ మంత్రుల రిట్రీట్ సందర్భంగా డాక్టర్ జై శంకర్ యు థాన్ స్వే తో సమావేశమయ్యారు . అనేక క్లిష్టమైన సమస్యలపై

భారతదేశం విధానాలను వివరించారు. బంగాళాఖాతం దేశాల బహుపక్ష సాంకేతిక ఆర్థిక , సహకార సంస్థ బిమ్స్ టెక్ సభ్య దేశాల విదేశాంగ మంత్రుల రీట్రీట్ సమావేశాలు నిన్న కొత్త ఢిల్లీలో ప్రారంభం అయ్యాయి. ఈ సమావేశాల మొదటి ఎడిషన్ జులై 2023లో థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో జరిగింది. బిమ్స్ టెక్ అనేది బంగాళాఖాతం చుట్టూ ఉన్న దేశాలను కలిపే సంస్థ. రవాణా , ఇంధనం, తీవ్రవాద వ్యతిరేకత వంటి రంగాలలో ఆర్థిక వృద్ధి , వాణిజ్యం, సహకారాన్ని ప్రోత్సహించడానికి పనిచేస్తుంది.

NSD

**AGNIVEERS**

మాజీ అగ్నివీరులకు కేంద్ర బలగాల నియామకాలలో పది శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పలు కేంద్ర భద్రతా దళ సంస్థలు ప్రకటించాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ , సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ , సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ , సశాస్త్ర సీమా బాల్ వంటి కేంద్ర బలగాల అధిపతులు మాట్లాడుతూ ... మాజీ అగ్నివీరులకు వయస్సులో సడలింపు ఉంటుందని, వారికి శారీరక సామర్థ్య పరీక్ష లలో వెసులుబాటు కూడా ఉంటుందని చెప్పారు. సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్‌లో మాజీ అగ్నివీరుల నియామకానికి హోం మంత్రిత్వ శాఖ ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుందని సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నీనా సింగ్ తెలిపారు. సీఐఎస్ఎఫ్ కూడా ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె మీడియాతో చెప్పారు. పది శాతం కానిస్టేబుళ్ల ఖాళీలను మాజీ అగ్నివీరులకు రిజర్వ్ చేస్తామని , వారికి ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్‌లో సడలింపు ఇస్తామని ఆమె తెలిపారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ , రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ , సశాస్త్ర సీమ బల్ , సీఆర్‌పీఎఫ్ సంస్థల డైరెక్టర్ జనరళ్లు కూడా తమ సంసిద్ధతను తెలిపారు. ఆర్మీలో ఉంటూనే క్రమశిక్షణను అలవర్చుకున్నందున అగ్నివీరులు తమ శక్తి, యుక్తులు నిరూపించుకుంటారని అన్నారు.

NSD

## CBI – NEET

నీట్ పేపర్ లీకేజి కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న రాకేశ్ రంజన్ అలియాస్ రాఖీని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ అరెస్ట్ చేసి పది రోజులు రిమాండ్ కు పంపింది. మరో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న సంజీవ్ ముఖియా పరారీలో ఉన్నారని, అయితే రాఖీ అరెస్ట్ తో ఈ కేసులో పురోగతి సాధించినట్లు సిబిఐ తెలిపింది. జార్ఖండ్ లోని హజారిబాగ్ లో గల ఒక స్కూల్ ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ తో కలిపి ఇప్పటి వరకు 12 మందికి పైగా అరెస్టైనట్లు సిబిఐ పేర్కొంది. హజారిబాగ్ లోని ఒయాసిస్ స్కూల్ నీట్ పేపర్ లీకేజి కేసులో ప్రధాన కేంద్రంగా ఉందని, అక్కడ నీట్ పేపర్ లీకేజీ జరిగిన తర్వాత బీహార్ కు కూడా పంపినట్లు సిబిఐ భావిస్తోంది. కాగా,  నీట్ యుజి కేసు విచారణను సుప్రీంకోర్టు ఈనెల 18కి వాయిదా వేసింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ పరీక్షా సంస్థ ఎన్.టి.ఏ దాఖలు చేసిన ప్రమాణ పత్రాలకు సంబంధిత కక్షిదారుల తమ స్పందన సమర్పించేందుకు వీలుగా విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నిన్న తెలిపింది.

**NSD**

**BJP JOBS**

2014 నుంచి 2023 మధ్య కేవలం 10 ఏళ్లలో 12.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించామని , ప్రపంచంలోనే అత్యుత్తమ ఉద్యోగాలను సృష్టించే దేశాల్లో ఒకటిగా భారత్ స్థానాన్ని సుస్థిరం చేసిందని బీజేపీ పేర్కొంది. న్యూఢిల్లీలో మీడియాను ఉద్దేశించి పార్టీ అధికార ప్రతినిధి మాట్లాడుతూ... 2004 నుంచి 2014 మధ్య UPA పాలనలో కేవలం 2.9 కోట్ల ఉద్యోగాల కల్పన జరిగిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం , దృడమైన రాజకీయ సంకల్పం వలన ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.

NSD

రాజ్ నాథ్ ఎయిమ్స్

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో నిన్న చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది.

**NSD**

**CHARDHAM YATRA**

చార్ ధామ్ యాత్ర యాత్రికులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ , ABHAను eSwasthya Dham పోర్టల్‌లో పొందవచ్చని ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. తద్వారా చార్ ధామ్ యాత్ర యాత్రికుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం వీలవుతుందని పేర్కొంది. యమునోత్రి , గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను కలిపి చార్ ధామ్ యాత్ర అని పిలుస్తారు. eSwasthya Dham పోర్టల్ యాత్రికులకు అనేక ప్రయోజనాలను అందజేస్తుందని వాటిలో ఒకటి ABHA తరం అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. యాత్రికులు తమ ABHA 14-అంకెల సంఖ్యను eSwasthya Dham పోర్టల్‌లో కొన్ని నిమిషాల్లో సులభంగా నమోదుచేసుకోవచ్చని శాఖ తెలిపింది. హెల్త్ రికార్డులను భద్రపరుచుకోవడం, ఆసుపత్రులలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆలస్యాన్ని నివారించడం, డాక్టర్ల అపాంట్ మెంట్లను నిర్ధారించుకోవడం వంటి సేవలు అభ అకౌంట్ ద్వారా సులభతరం అవతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇప్పటి వరకు సుమారు 65 కోట్లకు పైగా అభా అకౌంట్లు నమోదయ్యాయని తెలిపింది.

NSD

## DRDO – PROJECTS

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ( DRDO) సాయుధ దళాలు , ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలకు సంబంధించిన వివిధ అవసరాల కోసం టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ పథకం కింద పరిశ్రమలకు ఏడు కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది . డిఫెన్స్ , ఏరోస్పేస్ రంగాలలో పరిశ్రమలను , ముఖ్యంగా MSMEలు, అంకురాలను ప్రోత్సహించడంలో DRDO నిరంతర పనిచేస్తోందని, అందుకు ఈ ప్రాజెక్ట్ ల మంజూరు నిదర్శనమని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. మంజూరైన ప్రాజెక్టులలో ఎయిర్‌క్రాఫ్ట్ కోసం ఐస్ డిటెక్షన్ సెన్సార్ అభివృద్ధి , అండర్ వాటర్ లాంచ్ చేయబడిన మానవరహిత వైమానిక వాహనాలు , డిటెక్షన్ , న్యూట్రలైజేషన్

కోసం దీర్ఘ-శ్రేణి రిమోట్‌తో నడిచే వాహనాలు ఉన్నాయి. ఈ సాంకేతికతల స్వదేశీ అభివృద్ధి సైనిక పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

## TELANGANA-REVENUES

రాష్ట్రంలో ఆదాయాన్ని సాధిస్తున్న శాఖల తమ వార్షిక లక్ష్యాలను చేరుకోవాలని అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం మరింత మెరుగైన ఆదాయాలను నమోదు చేయాలని, పన్ను ఎగవేతలను నివారించడంలో అన్ని శాఖలు ఖచ్చితమైన నిబంధనలను పాటించాలని సూచించారు. వార్షిక లక్ష్యాలను చేరుకోవడంలో ప్రతి నెలా సాధించిన ఫలితాలను నిరంతరం సమీక్షించుకోవాలని, నగదు వసూళ్లలో పారదర్శకత పాటించాలని అందుకు అవసరమైన చర్యలను పునర్నించుకోవాలని చెప్పారు. ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ లు, మైనింగ్, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు, రవాణ శాఖల ముఖ్య అధికారులతో నిన్న ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూను పెంచడానికి తీసుకోవలసిన చర్యల గురించి సుధీర్ఘ చర్చలు జరిగాయి. ఈ సంవత్సరం జూన్ వరకు ఏర్పడిన రెవెన్యూ ను గత సంవత్సరంతో పోలిస్తే ఫలితాలు నిరుత్సాహంగా ఉన్నాయని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా లక్ష్యాలను నిర్ణయించుకొని వాటి సాధన దిశగా పనిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**NSD**

## TELANGANA-SAMPOORNATHA ABHIYAN-NIRMAL

తెలంగాణలో, నీతి అయోగ్ చేపట్టిన సంపూర్ణత అభియాన్ కింద పెంబి మండలం వ్యవసాయ రంగానికి నిర్దేశించిన వంద శాతం లక్ష్యాలను సాధించింద ని, 2,900 భూసార పరీక్షా

నమూనాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని దీనిని పూర్తిగా సాధించామని జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ ఆకాశవాణి న్యూస్‌కు తెలిపారు. 3 వేల 200 వందల మంది రైతులందరికీ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద పెట్టుబడి సాయం అందించామని ఆయన చెప్పా రు. నిర్ణీత లక్ష్యం లో లేనప్పటికీ మండలంలో రెండు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేశామన్నారు. పెంబి బ్లాక్‌లోని ఇటిక్యాల్ గ్రామానికి చెందిన రైతు , గుగులోత్ రెడ్డి భూసార పరీక్ష చేయించుకోవడం తనకు చాలా సహాయపడిందని , వ్యవసాయ నిపుణులు ఇచ్చిన సూచనలను అనుసరించి తన నాలుగు ఎకరాలలో పత్తి దిగుబడి దాదాపు రెట్టింపు అయ్యిందని తెలిపాడు.

**NSD**

**JEETENDRA NP-I 11.07.2024**

**JAISHANKAR-U THAN SWE MEETING**

External Affairs Minister Dr. S Jaishankar has asked Myanmar's Deputy Prime Minister and Foreign Minister U Than Swe for the early release of unlawfully detained Indians by cyber scam gangs in Myanmar. Dr Jaishankar met his Myanmar counterpart on the sidelines of BIMSTEC Foreign Ministers' Retreat, where he emphasised India's concerns over several critical issues. India's commitment to Myanmar's democratic transition was also reaffirmed during the meeting. Dr. Jaishankar today welcomed colleagues from across the world for the second Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation(BIMSTEC) Foreign Ministers' Retreat. On the sidelines of the retreat, Jaishankar also held tete-a-tete with his colleagues.The first edition of the BIMSTEC Foreign Ministers' Retreat was held in Thailand's Bangkok in July 2023. BIMSTEC is a regional organization that connects countries around the Bay of Bengal to promote economic growth, trade, and cooperation in areas like transportation, energy, and counter-terrorism.

NET/2331HRS

**SHUKLA MP-I 12.07.2024**

**AGNIVEERS**

Central forces will implement ten percent reservation for ex-

Agniveers. Amid debate over the Agnipath scheme, the central forces have announced that they will implement ten per cent reservation for former Agniveers. The chiefs of central forces such as Border Security Force, Central Reserve Police Force, Central Industrial Security Force, and Sashastra Seema Bal said that former Agniveers will get relaxation in age and there will also be no Physical Efficiency Test for them.

Director General, CISF, Nina Singh said Home Ministry has taken a big step of recruiting Ex Agniveers in Central Armed Police Forces. Talking to media, she said CISF has also made all arrangements in this regard. She added that ten percent vacancies of constables will be reserved for Ex Agniveers and they will be given relaxation in Physical Efficiency Test.

**(S/B DG CISF https://x.com/DDNewslive/status/1811362763861529059 )**

Director General, Border Security Force, Nitin Agrawal said there are getting ready soldiers, and nothing can be better than that. He said all forces will benefit from it and Ex Agniveers will get ten percent reservation in the recruitment.

**(S/B DG BSF https://x.com/DDNewslive/status/1811368982517068024 )**

Director General, Railway Protection Force, Manoj Yadava said all recruitment for the constable post in RPF will have a ten percent reservation for Ex Agniveers. He said RPF is excited to welcome Ex Agniveers.

**(S/B DG RPF https://x.com/DDNewslive/status/1811361750870077489 )**

Director General, SSB Daljit Singh said Sashastra Seema Bal has reserved 10 percent of Constable vacancies for ex-Agniveers. He added that the first batch will be given an age relaxation of five years.

**(S/B DG, SSB Daljit Singh https://x.com/DDNewslive/status/1811330857837162593 )**

Director General, CRPF Anish Dayal Singh said all arrangements to recruit ex-agniveers in CRPF have been made. He said Agniveers will prove to be an asset as they have gained discipline while being in the Army.

**(S/B DG, CRPF Anish Dayal Singh https://x.com/DDNewslive/status/1811332569469796429 )**

CB/Suparna/0345

**SHUKLA MP-I 12.07.2024**

**CBI - NEET**

The Central Bureau of Investigation has arrested a man called Rakesh Ranjan, alias Rocky, who is believed to be the kingpin in the NEET paper leak case. He has been sent to the CBI's custody for 10 days. Rocky is also linked to another key figure in this racket, Sanjeev Mukhiya, who has been involved in this scam for two decades and is on the run. The arrest of Ranjan, or Rocky, could help CBI wide open the NEET peper leak case. The probe agency has so far arrested over a dozen people, including the principal and vice-principal of a school in Jharkhand's Hazaribagh. The CBI and various state police forces are investigating a national racket that involves leaking of question papers for competitive exams like NEET. The CBI has so far filed six FIRs including five for three separate cases in Bihar. The probe so far indicate that the NEET paper leak may have had its origins in the Oasis School in Hazaribagh. Papers leaked from there also made their way to Bihar, a CBI official said. The NEET-UG exam is taken for admission to undergraduate medical courses.

**Various Sources/0552**

**SHUKLA MP-I 12.07.2024**

**BJP JOBS**

BJP has said that 12.5 crore jobs were created in just 10 years between 2014 and 2023, cementing India's position as one of the world's best job creating nations. Addressing media in New Delhi, party spokesperson stated that in stark contrast, UPA rule had seen a meagre 2.9 crore job creation between 2004 and 14. He added that there is a stable government and political will under Prime Minister Narendra Modi's leadership.

**CB/Suparna/**0440

**PARAS EP-I 11.07.2024**

**CHARDHAM YATRA**

Chardham Yatra pilgrims can now create their Ayushman Bharat Health Account, ABHA on the eSwasthya Dham portal. The Uttarakhand Government's Department of Health and Family Welfare has launched the portal called eSwasthya Dham. eSwasthya Dham portal helps in monitoring the Char Dham Yatra pilgrim's health parameters. It ensures the smooth journey of pilgrims visiting Yamunotri, Gangotri, Kedarnath, and Badrinath-

together called as the Char Dham Yatra. Union Health Ministry said in a release that the eSwasthya Dham portal provides a range of benefits to the pilgrims and one of them is the generation of ABHA. Pilgrims can easily create their ABHA 14-digit number at the eSwasthya Dham portal in a couple of minutes. Till date, over 65 crore ABHA have already been created. ABHA comes with several benefits for citizens including storing and managing their health records safely. It also allows them to share the health records securely with doctor anytime and anywhere with their consent. Through ABHA citizens can avail several digital health benefits from avoiding the long queues at healthcare facilities for registration to facilitating doctor appointments

**SHUKLA::HK MP-I 12.07.2024**

**TELANGANA-REVENUES**

Telangana Chief Minister A Revanth Reddy has directed all revenue-generating departments in the state to strive to meet their annual targets and implement necessary measures to increase revenue compared to the previous fiscal year. He emphasised the importance of strict measures to prevent tax evasion across all departments. The Chief Minister instructed each department to set monthly targets in line with their annual goals and to regularly review their progress. He also stressed the need for transparency in revenue collection and suggested restructuring departments if necessary to enhance revenue generation. He held a review meeting in Hyderabad last evening with key officials from the excise, commercial taxes, mining, stamps and registrations, and transportation departments. Various issues were discussed during the nearly four-hour meeting. An official release states that the Chief Minister noted that the revenue generated up to June this fiscal year was not promising compared to the annual target. He urged officials to set monthly targets and work diligently to achieve them. Deputy Chief Minister Bhatti Vikramarka, Ministers Ponguleti Srinivas Reddy and Jupally Krishna Rao, Chief Secretary Santhi Kumari, and Finance Special Chief Secretary Ramakrishna Rao were present.

**M. S. LAKSHMI/HYDERABAD/MAIL/0612**

**SHUKLA::HK MP-I 12.07.2024**

**TELANGANA-SAMPOORNATHA ABHIYAN-NIRMAL**

In Telangana, an aspirational block, Pembi (पेंबी) Mandal has

achieved hundred per cent targets set for Agriculture sector under Sampoornatha Abhiyan taken up by the Niti Ayog. District Agriculture Officer Anji Prasad informed Akashvani News that all 2,900 Soil Health samples have been collected as target set. He further said all farmers against a target of 3200, have been given the investment support under the Pradhana Mantri Kisan Samman Nidhi. He also said though there was no set target, two Farmer Producers Organisations have been established in the Mandal.

**(S/B- ANJI PRASAD)**

A farmer from Itikyal (इटिकयाल) village of Pembi block, Guguloth Reddy (गुगुलोत रेड्डी) informed that getting the soil test done has helped him a lot and cotton yield in his four acres has almost doubled after following the suggestions given by the agriculture experts based on soil health report.

**(S/B- GUGULOT REDDY)**

Gugulot Reddy also suggested other farmers to get the soil tests done so that they also can prosper.

**M. S. LAKSHMI/HYDERABAD/MAIL/0619**

**SHUKLA MP-I 12.07.2024**

**DRDO - PROJECTS**

Defence Research and Development Organisation (DRDO) has awarded seven new projects to industries under the Technology Development Fund scheme for various requirements of the Armed Forces and aerospace and defence sectors. Defence Ministry said, these project sanctions are a testimony to the continuing endeavour of DRDO in nurturing Industries, especially MSMEs and start-ups, in defence and aerospace domains. The sanctioned projects include the development of Ice Detection Sensor for Aircraft, Underwater Launched Unmanned Aerial Vehicles and Long-range remotely operated vehicles for detection and neutralisation. The Ministry said, the indigenous development of these technologies will strengthen the military industrial ecosystem.

**<><>DIPENDRA/0626**